31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 11 జూన్ 2026 పేజీలు : 8

# బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-హుజురాబాద్లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జూన్ 10 :** హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే బూత్ లెవెల్ ఏజెంట్ల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమన్వయ సమావేశం బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త -2లో

# జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదు

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- 48 నుంచి 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ
- హమాలీల, గన్నీ బ్యాగుల కొరత ఉన్నప్పటికీ రికార్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి , జూన్ 10:** జగిత్యాల జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో 5.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 436 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని, కొనుగోళ్లు సక్రమంగా లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ఈ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు.మిల్లర్ల వద్ద స్థల సమస్యలు ఎదురైన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించారని, మిల్లర్లు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించామని చెప్పారు. మొత్తం 81,954 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే రూ.1,075 కోట్లు విడుదల చేశామని, దాదాపు 90 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల ఖాతాల్లో 48 నుంచి 72 గంటల్లోనే నగదు జమ అవుతోందని పేర్కొన్నారు.హమాలీల కొరత, గన్నీ బ్యాగుల కొరత వంటి అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ జిల్లాలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరి, 47 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహించగలిగామని మంత్రి వెల్లడించారు.మాజీ -2లో



### టెక్స్‌టైల్ పార్క్‌పై

# జిల్లా కలెక్టర్ సమీక్ష

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట , జూన్ 10 :** సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లోని వివిధ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖలకు చెందిన అధికారులు,టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ బాధ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లోని ప్లాట్ల బదిలీకి సంబంధించిన ఎన్‌ఓసీల జారీ, టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి సరఫరా, కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (సీఈటీపీ)వినియోగం, కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ ) ఏర్పాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్లాట్ల బదిలీ, ఎన్‌ఓసీల జారీకి సంబంధించి అందిన అర్హత కలిగిన దరఖాస్తులను వీలైనంత త్వరగా స్టేట్ లెవల్ -2లో

### రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో

# రూ.2 వేల కోట్ల అవినీతి

**మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి, జూన్, 10:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో 2 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మున్సి పల్ వైస్ ఛైర్పర్సన్ మున్నా, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటే శ్వర్ రావుతో కలిసి బుధవారం విలేక రుల సమావేశంలో మాట్లాడారు.ధర్మపురి నియోజకవర్గంలో మాజీ మంత్రి కొప్పు ల ఈశ్వర్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సమావేశంలో రైతులు ఏవిధముగా దగా చేయబడుతున్నారో, ఇసుక అక్రమ రవాణా పై చర్చించినా మని అన్నారు. జీవన్ రెడ్డి కందువా మా ర్చగానే కాంగ్రెస్‌లో అవినీతి కనపడు తుందా అని లక్ష్మణ కుమార్ మాట్లాడు తున్నారని,నేను ఏనాడైనా వాస్తవాలు మాట్లాడుతున్న అని,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కాగానే వాస్తవాలు విస్మ రిస్తున్నారని,రైతుల దోపిడి కనపడడం లేదని,లక్ష్మణ కుమార్ మంత్రి కాగానే రైతులు ను విస్మరిస్తే ఎలా అని, -2లో

### భవిష్యత్ తరాల కోసం

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 10 :** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు మరియు పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన -2లో

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** భూపాలపల్లి జిల్లా నల్లగుంట గ్రామపంచాయతీ చెందిన బానోత్ రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది రమేష్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నందు పాలసీ కలిగి ఉండడం తో ఆయన కుటుంబానికి సంస్థ నుంచి మంజూరైన రూపాయలు 736116 చెక్కును బుధవారం రోజున నామినీ అయినా బానోత్ సుమ కి స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీదేవి ఉప సర్పంచ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సంస్థ డీజీఎం రంగుల సతీష్ వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్ ములుగు బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ భూపాల్ పల్లి మేనేజర్ సంతోష డి ఓ లు రాజు రజిత నారాయణస్వామి జయమ్మ జగదీష్ మంజుల తిరుమల ఎస్ ఓ లు సుజాత లక్ష్మీ ప్రసన్న రాజ ప్రమీల సాంబయ్య ఎగ్జిక్యూట్ లు శ్రీకాంత్ కార్తీక్ భాస్కర్ మహేశ్వరి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శాంతి ఖని బొగ్గు గని సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 10 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాంతి ఖని గనిని బుధవారం ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం సందర్శించింది. గని లోపట పని స్థలాలను పరిశీలించింది. బొగ్గు నిక్షేపాలు ఉన్న సాలార్జింగ్ సీన్, సౌత్, నార్త్, ఈస్ట్ లో బొగ్గు నిక్షేపాలున్న పని స్థలాలను పరిశీలించింది. బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు పని స్థలాలను సింగరేణి అభివృద్ధి నేపథ్యంలో ఈ గని నుండి పెద్ద మొత్తంలో బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు అనుకూల పరిస్థితు లు, సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించే విషయమై ప్రతినిధి బృందం చర్చించింది. దీనిపై నివేదికను రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ గనిలో 30నుండి 40మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు వెలికి తీసి ఎందుకు తగు వ్యానులను సింగరేణి సిద్ధం చేసింది. గతంలో ఈ గని లో కంటిన్యూర్ మైనర్, బోల్టర్ మైనర్ టెక్నాలజీని వినియోగించారు. అయినప్ప టికీ బొగ్గు ఉత్పత్తి సాధ్యం కాకపోవడంతో ఆస్ట్రేలియా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి బెల్లంపల్లిలోని శాంతి ఖని గనిని నడిపించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ గనిని తాగు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విషయమై నేడు సింగరేణి సీ అండ్ ఎండికి మందమర్రి జిఎం ఆధ్వర్యంలో నివేదిక అందజేయనున్నారు. ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందంతో సీ అండ్ ఎండి శాంతిఖని బొగ్గు గని భవిష్యత్తుపై తగునిర్ణయాలు తీసుకోనున్నారు.

## భవిష్యత్ తరాల కోసం...

**మొదటి పేజీ తరువాయి...**విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదు

**మొదటి పేజీ తరేవాయి...**ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ధాన్యంలో 10 కిలోల కోత విధించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు. ఆయనకు సంబంధించిన ట్రక్ షీట్‌ను మీడియా ముందు ఉంచుతున్నామని, మొత్తం 190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి చెల్లింపులు కూడా చేసినట్లు స్పష్టం చేశారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోళ్లతో పాటు ఇతర పంటల కొనుగోళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న దిగుబడులు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు. జిల్లాలో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 1,100 కోట్లకు పైగా జమ చేసినట్లు చెప్పారు. ఈ సీజన్‌లో సుమారు 47 వేల టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటించగా, తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అన్ని పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరగలేదని, తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించామని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, మీడియా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో...

**మొదటి పేజీ తరువాయి...**లక్ష్మణ కుమార్ మంత్రి కాగానే సమ స్యలు అన్ని కనుమరుగు అయిపోతాయా అని జీవన్ రెడ్డి విమర్శించారు. ధర్మపురి తహసిల్దార్ 3 వేల ఇసుక డంప్ సీజ్ చేశారని, సుమారు 30 లక్షల విలువైన ఇసుక ఏమైందని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. వాస్తవాలను ఎవరు వక్రీకరిస్తున్నారని, ఇసుక దోపిడీ..30 లక్షలు ఎటు పోయాయి మంత్రి జవాబు చెప్పాలని, ట్రక్ షీట్ ఎక్కడి నుండి వస్తుంధో మంత్రికి తెలుసా అని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలు రశీదులు ఇవ్వడం లేదని, నేను విక్రయించిన ధాన్యం 544 బ్యాగులు 218 క్వింటాలు తూకం వేశారని, నాకు ట్రక్ షీట్ 190 క్వింటాళ్ల కు ఇచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ఐదు కిలోల చొప్పున 28 క్వింటాలు కోత విధించారని, మరో రైతుకు ధర్మకాంటా ప్రకారం 271 క్వింటాళ్ల రావాల్సి ఉండగా, ట్రక్ షీట్ 250 క్వింటాలకు ఇచ్చారని, ధర్మ కాంటా ట్రాక్ షీట్ మధ్య ఎందుకు వ్యత్యాసం వస్తుందని, మిల్లర్ల దోపిడికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి అని, ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తా అని లక్ష్మణ కుమార్ అంటున్నారని, రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, రెండేళ్లు మీరే మంత్రిగా ఉండండి..మీరు రాజీనామా చేయాలని కోరుకోవడం లేదని మరో రెండేళ్లు ప్రజల పక్షాన పోరాటం చేస్తాం అని జీవన్ రెడ్డి అన్నారు. నిష్పక్షపాతంగా రైతుల పక్షాన పాలన సాగిస్తే చాలని లక్ష్మణ కుమార్ కు హితబోధ చేశారు. మూడు కిలోలు కోత విధించారని చెప్పిన కానీ ఐదు కిలోలు అదనపు తూకం వేశారని, తూకం వేసేటప్పటికీ 17 శాతం ఉండాల్సి ఉండగా, 10 శాతానికి పడిపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు అధికారులు చెబుతున్నారని, రైతులు క్వింటాల్ కు పది కిలోల చొప్పున 250 నష్టపోతున్నారన్నారు. జగిత్యాల లో 125 కోట్ల దోపిడి జరిగిందని . ఈ దోపిడి మిల్లర్ల కే పరిమితం అయిందా..అధికారాలకు వాటా ఉందా.. నాయకులకు కూడా ఉందాఅనేది చెప్పాలన్నారు. ధాన్యం సేకరణలో రాష్ట్రంలో సుమారు 2000 కోట్ల మిల్లర్ల దోపిడీ జరిగిందన్నారు. రైతు దగా రుజువు చేస్తున్నామని, 3 వేల ఇసుక డంప్ లు సుమారు 30 లక్షల ఇసుక ఆధారాలు ఇస్తున్నమని, మంత్రి లక్ష్మణ కుమార్ ఎందుకు పట్టించుకోవడం లేదని, విచారణ చేపట్టాల్సిన బాధ్యత లేదా..అని ప్రశ్నించారు. 30 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయి...రైతు సంక్షేమం కోసం పాటుపడేవారితేధర్మ కాంటా తూకం ప్రకారంగా రైతులకు డబ్బులు చెల్లించాలి అని బీ ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాదన్నారు. జిల్లా కలెక్టర్ ధర్మపురి ఇసుక డంప్ విచారణ చేపట్టాలని, కేసిఆర్ పదివేలు రైతు బంధు ఇస్తేరేవంత్ రెడ్డి పదిహేను వెలు ఇస్తామని చెప్పి మూడు పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం కన్న మెరుగైన పాలన ఇస్తామ ని చెప్పి అధికారంలోకి వచ్చి, గత ప్రభుత్వంతో పోల్చుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లు గడుస్తున్న..కాళేశ్వరం లో కుంగిన పిల్లర్లు కూడా మరమ్మతు చేయలేదని, హిట్లర్ గతి ఏమైందో అందరికీ తెలుసు అని రేవంత్ రెడ్డి హిట్లర్ను ఆదర్శం గా తీసుకొని మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నోటోరియస్ క్రిమినల్ హిట్లర్ అని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉండి ప్రజాస్వామ్యంలో ఎవరైనా హిట్లర్ ను ఆదర్శంగా తీసుకుంటారా మీనాక్షి నటరాజన్ చేయని తప్పుకు టార్గెట్ చేస్తున్నారని, వాస్తవాలు వెలికి వస్తాయని అన్నారు. ఇసుక దోపిడీ, మిల్లర్ల దోపిడీ సాక్ష్యాలతో బయట పెడుతున్నామని అన్నారు. వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నావ్.. అని లక్ష్మణ కుమార్ ను నిలదీశారు. కెసి ఆర్ ను ఆడిపోసుకోవడంతోనే కాలం గడుపుతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణ మాఫీ పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలని రైతు బీమా పేరిట ఐదు లక్షలు ఇచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి రైతు బీమా కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, కుటుంబం యూనిట్ గా ఇచే బీమా పై ఇంకా స్పష్టత లేదన్నారు. సమావేశంలో కౌన్సిలర్ దేవేందర్ నాయక్, శివకేసరి బాబు, మున్న బాయ్, మహిపాల్ రెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, పుప్పాల అశోక్, రాధా కిషన్ రావు, నేహాల్, మాజీ ఎంపీ పి మాసర్తి రమేష్, సర్పంచ్ శీలం సురేందర్, పల్లె లక్ష్మీ రవి, పొనిశెట్టి మహేష్, సుమన్ రావు, అల్లాల ఆనంద్ రావు, గుండా మధు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్‌పై...

**మొదటి పేజీ తరువాయి....** కమిటీ సమావేశంలో పరిశీలనకు ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి సరఫరా కోసం ఇరిగేషన్ మిషన్ భగీరథ అధికారులతో కలిసి టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి లభ్యత ఉన్న ప్రత్యామ్నాయ వనరులను గుర్తించాలని సూచించారు. టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భవిష్యత్తులో డైయింగ్, ప్రాసెసింగ్ వంటి యూనిట్లు ఏర్పాటు అయితే సీఈటీపీ సమర్థవంతంగా వినియోగించుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ పై సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో చేనేత, జౌళి సహాయ సంచాలకులు సంతోష్ కుమార్, ఈఈ మిషన్ భగీరథ ముజాహిబ్ అన్వర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హన్మంతు, టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, యూనిట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం

**మొదటి పేజీ తరువాయి....** సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో ఏజెంట్లు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. 2028 అసెంబ్లీ ఎన్నికలు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరు ఇందులో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రణాళిక చేయాలని కోరారు. ఓటు హక్కు ఎంతో ముఖ్యమైన ప్రాథమిక హక్కు అని, అందరికి ఓటు హక్కు వచ్చేలా చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పులు చేయడం తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రతి సభలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నానని చెప్తున్న ముఖ్యమంత్రి మరో వైపు హైడ్రా పేరిట నిరుపేదల ఇళ్లను కూల్చుతున్నాడని మండిపడ్డారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పేరున శ్రీ కోటేశునికి ప్రత్యేక పూజలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం భారత ప్రధానిగా సుదీర్ఘ కాలం పాటు పదవిలో కొనసాగిన రికార్డ్ సాధించిన నరేంద్ర మోడీ పేరున బిజెపి వెల్గటూర్ మండల శాఖఅధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 4399 రోజుల సుదీర్ఘకాలం పదవిలో ఉంటూ సుపరి పాలన అందిస్తున్నారని, భవిష్యత్తులో



కూడా ప్రజలకు సుపరిపాలన అందిం చాలని కోరుకుంటూ కోటేశ్వరస్వామికి అభిషేక పూజలు చేయించారు. కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి దుబ్బాక సాగర్, సంఘ వెంకటగిరి, మండల పార్టీ ఉపాధ్యక్షులు దుంపటి కిరణ్, యువజన నాయకులు బిసవేని హరీష్ గౌడ్, బూతు అధ్యక్షులు చెల్లా శ్రీనివాస్, కొదురుపాక లక్ష్మణ్, రాపాక నికిల్, చల్ల సాయి, పాండు, వేల్పుల బాపు, దాసరి తిరుపతి, అన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి

**చురకలు విలేఖరి జగి త్యాల, జూన్ 10:** మధ్యప్ర దేశ్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మీనాక్షి నటరాజన్ నామినే షన్‌ను తిరస్కరించడం ప్రజా స్వామ్యంపై జరుగుతున్న దాడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మీనాక్షి నటరాజన్ పై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అయినప్పటికీ రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను వేధించడం భారతీయ జనతా పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు.ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ తన చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు.

## టిఆర్ఎస్ అధినేత కవిత సమక్షంలో పార్టీలో చేరికలు

**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 10 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు వృత్తుల్లో స్థిరపడ్డ ప్రముఖులు బుధవారం టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కవిత సమక్షంలో టి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ కవిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా ఇంచార్జ్ మజీద్, నాయకులు సయ్యద్ జావిద్, కదిరే భాస్కర్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని టిఆర్ఎస్ భవనంలో వారందరూటిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి స్వచ్ఛందంగా పలు పార్టీల కార్యకర్తలు, నాయకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

## కోటేశుని హుండీ ఆదాయం రూ, 188,799



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి దేవ స్థానం హుండీ బుధ వా రం లెక్కించగా 3 నెలల 20రోజుల వ్యవదికి కేవల ం రూ,లు 1,88,799 మాత్రమేసమకూరాయి,రోజురోజుకు భక్తులరద్దీ పెరుగుతున్నా, వైశాఖ మాసంలో స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాలు జరిగినా హుండీ ఆదాయం మాత్రం పెరగకపోవడానికి కారణం నిర్వాహణ లోపమేనని చెప్పక తప్పదు. ఎండోమెంట్ పరిధిలో ఏళ్ల తరబడిగా కొనసాగు తున్న ఈ ఆలయంలో కనీసం ఓ క్లర్క్ లేకపోవడం, ఇంచార్జి కార్యనిర్వాహణ అధికారి కావడం, ఆలయ అర్చకులకే టిక్కట్ల బాధ్యత అప్పగించే పరిస్థితి నెలకొనడం విచారకరం.ఎండోమెంట్ ఆధీనంలో ఉండి ఈ ఆలయ నిర్వాహణకు కనీస హుండీ కీపర్,క్లర్క్ కనీసం టికెట్లు విక్రయానికి ఉద్యోగి లేక పోవడంతో ఆలయ కార్యనిర్వా హణ లోపాల కారణంగానే ఆలయ ఆదాయానికి గండి పడుతుందని భక్తుల ఆరోపణ, ఇప్పటికైనా దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆలయ విదినిర్వాహణ లోపాలను పర్యవేక్షించి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతు న్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, ఆలకమిటీ, శ్రీవల్లి సేవా సమితి మహిళలు, పోలీస్ సిబ్బంది,అర్చకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న వెటర్నరీ అసిస్టెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం ప్రభుత్వ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో దాదాపు ఏడుసంవత్సరాలు వెటర్నరీ అసిస్టెంట్‌గా సేవలు అందించిన ఆకుల నాగరాజు బదిలీపై వెళుతుండడంతో బుధ వారం వెల్గటూర్ మండల పశు వైద్యాధికారి, సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.నాగరాజు అంకితబావంతో,క్రమశిక్షణతో సహోద్యోగులు,పశు పోషకుల తో కలుపుగోలుగా అంకిత బావంతో విధులు నిర్వహించిన తీరును పశు వైద్యాధికారిని శ్రీప్రియ,స ిబ్బందికొనియాడారు.ఆయన సహకారం,స్నేహపూర్వక స్వభావం, సేవా భావం అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయ న్నారు.బదిలీపై వెళుతున్న స్థానంలో మరింత ఉన్నతంగా సేవలు అందించి మన్నన పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల పశువైద్య సిబ్బంది, పశు పోషకులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు బావిలో దిగబడి రైతు మృతి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ లో ప్రమాద వశాత్తు వ్యవసాయ బావి బురదలో దిగబడి సంగ పోచయ్య 55,అనే రైతు మృతి చెందినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. బుధవారం పొలం వద్దకు వెళ్లిన పోచయ్య వ్యవసా యబావి బురదలోమోటార్ దిగబడినట్లు గుర్తించి బురదలో దిగబడిన మోటార్ ను పైకి లేపేందుకు బావి లోకిదిగి నీటిలో మోటార్ సరిచేసే సమయంలో ప్రమాదవశాత్తు బురదలో దిగబడి నీటి లో మునిగి మృతి చెందినట్లు తెలిసింది. పొలం వద్దకు వెళ్లిన పోచయ్య ఇంటికి తిరిగి రాకపోవ డంతో అనుమానంతో కుటుంబ సభ్యులు వెళ్లిచూడగా బావి గట్టు పైన పోచయ్య దుస్తులను చూసి అనుమానంతో గ్రామస్థులకు తెలిపి బావి లోకిదిగి గాలించగా నీటిలో అడుగున బురదలో కోరుకుపోయి మృతిచెందిన



పోచయ్య మృతదేహం గుర్తించి బయ టకు తీశారు. విషయం పోలీసులకు తెలుపగా సంఘటన స్థలానికివెళ్లి పరిశీ లించి వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వఆసుపత్రికి తరలించి, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## గెస్ట్ లెక్చరర్ నియామకం కోసం ఆహ్వానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం : జూన్ (10):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 2026 – 2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడి యట్ నర్సింగ్ సబ్జెక్టు బోధించుటకు గెస్ట్ లెక్చరర్ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఎర్ర రజిత బుధవారం తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణులై బోధన అనుభవం గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను అర్హత , ఆసక్తిగల అభ్యర్థులు జూన్ 12వ తేదీ సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల లోపు తమ దరఖాస్తులను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తులను నేరుగా సమర్పించలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆమె పెర్కోన్నారు.

## ప్రగతి ప్రణాళిక గ్రామసభలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (10):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకీర్ కోండాపుర్ గ్రామలలో గ్రామసభ ప్రత్యేక అదికారులు ఎంపిడివో గణేష్, తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిఓ రామకృష్ణ రాజు,డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ లు నిర్వహించారు. వర్షాకాల సన్నద్ధత,సురక్షిత త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణల వన సంరక్షణ,మొక్కల పెంపకం వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నివారణ చర్యలు వంటి వదలకు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎఓ అకు రాజ్ కుమార్, సర్పంచ్ లు బండి రాజేష్, బస శ్రావణ్,కనుక నాగేష్ ,తోట రమేష్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదుర్‌లో ఉచిత వైద్య శిబిరం

### - మైత్రి అసుపత్రి అధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య సేవలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం : జూన్ (10):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలోబుధవారం సోమ శ్రీనివాస్ 51 వ జయంతి సందర్భంగా గ్రామకళవేదిక ఆవరణలో మైత్రి అసుపత్రి అధ్వర్యంలో డాక్టర్ జెఎన్ వెంకట్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 300 పైగా ఉచిత బ్లడ్ గ్రూప్ షుగర్ టెస్ట్, ఈసీజీ 100 ,టుడికో 50 ఉచిత మందులు గ్రామంలో ఉన్న ప్రజలందరికీ సేవలు అందించారు.మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చి మా ప్రజలకి ఇలాంటి సేవలు చేయడం మా అదృష్టమని సర్పంచ్ బండి రాజేష్ అన్నారు

# అమ్మ చూపు నలుగురికి వెలుగు..!

**- విషాదంలోనూ గొప్ప నిర్ణయం..**
**-తల్లి నేత్రదానానికి కుటుంబం ముందుకు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10:** తల్లి మరణం కలిగించిన విషాదాన్ని పక్కనపెట్టి, ఆమె చూపును నలుగురికి పంచాలనే గొప్ప సంకల్పంతో ఓ కుటుంబం నేత్రదానానికి ముందుకొచ్చింది. గోదావరిఖని అడ్డగుంటపల్లి సమీపంలోని శ్రీనిధి టవర్స్ అపార్ట్‌మెంట్‌లో నివసించే ముస్త్యాల వజ్రమ్మ (76) మంగళవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, అపార్ట్‌మెంట్ ముఖ్య సలహాదారు లగిశెట్టి చంద్రమౌళి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా, వారు వెంటనే అంగీకరించారు. దీంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గోదావరిఖని ఆర్సీ కజంపురం రాజేందర్, కార్పొరేటర్ చిదురాల నాగరాజు, నార్ల ప్రసాద్, రేణికుంట చందర్ బాలకృష్ణ, నాగరాజు, జ్యోతి, శ్రీనిధి టవర్స్ అధ్యక్షుడు దర్శనరెడ్డి, గౌరవ అధ్యక్షుడు విశ్వనాథం, సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రాంరాజయ్య, సత్యం, సురేందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. విషాద సమయంలోనూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ తల్లి నేత్రాలను దానం చేసిన కుమారులు ముస్త్యాల రమేష్--పద్మ, రాజేందర్--జయశ్రీ, కుమార్తె రమాదేవి--గడ్డం సత్యనారాయణలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌తో పాటు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, కేఎస్ వాసు, వెల్ది కవిత అనంతరాములు, జ్యోతి, తాడబోయిన రాములు, శశికళ అభినందించారు. 'మరణానంతరం కూడా జీవితం కొనసాగాలంటే నేత్రదానం వంటి మహోన్నత సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి' అని వారు పేర్కొన్నారు.

### వడ్ల కొనుగోలులో జరిగిన అవినీతిపై మంత్రికి

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సవాల్

**జగిత్యాల ప్రతి నిధి,జూన్, 10 :** ధాన్యం కొనుగోలుపై ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సమావేశంలో భాగంగా ధాన్యం కొనుగోలులో వచ్చిన అవకతవకలపై గట్టి తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ లక్ష్మణ్ కుమార్ ఊ అంటే రాజీనామా చేస్తా" అనే మాటలు మీకు అలవాటుగా మారాయని, ఎన్నికల సమయంలోనూ ఎన్నికల తర్వాతనూ ఇలాంటి ప్రకటనలు చేయడం సాధారణం కాదని ఆయన విమర్శించారు.ఎన్నికల గెలువక ముందు ఎన్నికల్లో, అలాగే మంత్రి అయిన తరువాత కూడా రాజీనామా చేస్తా లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు పెట్టడం సాధారణంగా మారిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు జగిత్యాల జిల్లా లో ధాన్యం కొనుగోళ్లో అవకతవకలు జరిగింది లక్ష్మణ్ కుమార్ కు కనిపించడం లేదా, అధికారం చెప్పడం లేదా, రైతుల గోడు వినిపించడం లేదా అని ప్రశ్నించారు.లక్ష్మణ్ కుమార్ నువ్వు ఏది చెప్పితే అది నిజం అని అనుకోవాలా అని,మీరు మీ అధికారులు, నువ్వు కల్లాల వద్ద వచ్చి పర్యవేక్షించడం వల్ల కొనుగోలు సక్సెస్ అయిందని గొప్పలు చెప్పుకొంటున్నావు కదా కానీ ఈ రోజు వరకు కల్లాల వద్ద 20 శాతం వడ్లు అలానే ఉన్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం మక్కలు కొనక పోతే రైతు వాపస్ తీసుకపోయిండ్రు నీ ఘనకార్యం వలన జగిత్యాల జిల్లా లో 40 కిలోల బస్తా కు 3.300 కిలోలు, 3.400 కిలోలు కటింగ్ చేసిన సంగతి ఏ కొనుగోలు కేంద్రానికి వెల్లిన రైతులు అవినీతి జరిగింద జరగలేదా అనే విషయం చెబుతారని ఆయన అన్నారు.వడ్లు పోసిన తరువాత నెలల తరబడి రైతులు కల్లాల వద్ద పడిగాపులు గాసిన కాంటాలు ప్రారంభం చేయలేదు ఇది నిజం కాదా.. కాంటా ప్రారంభిస్తే అక్కడ కటింగ్ లు, కాంటా అయితే లారీలు రావు, లారీలు వస్తే హమాలీ కొరత, కొన్ని చోట్ల రైతులే సొంతంగా ధాన్యాన్ని లారీలోకి ఎత్తుకునే పరిస్థితి..అదేవిధంగా గ్రేడ్ పేరు మీద డబ్బులు గుంజుకున్నారని విమర్శచించారు.ఏ గ్రేడ్ వడ్లు కు ప్రభుత్వం నిర్ణయించిన ధర 2,389 రూపాయలు, లక్ష్మణ్ కుమార్ నువ్వు ఏ కొనుగోలు కేంద్రానికి వెళ్ళి తెలుసుకో ఏ గ్రేడ్ వడ్లు ను బి గ్రేడ్ గా మార్చి 2,369 రూపాయలకు కొనుగోలు చేసింద్రా చేయలేదా అని ప్రశ్నించారు.

# అర్చకులు, పురోహితులను సన్మానించిన హిందూ ఉత్సవ సమితి

**-అమ్మ చూపు నలుగురికి వెలుగు..!**
**- విషాదంలోనూ గొప్ప నిర్ణయం.. తల్లి నేత్రదానానికి కుటుంబం ముందుకు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 10 :** భారత దేశ సనాతన ధర్మాన్ని కాపాడుతూ హిందూ మత ధర్మాన్ని, సంస్కృతులను కాపాడుతూ పౌరుల హితం కోరుతూ పురోహిత,అర్చక వృత్తితో హిందూ దేవాలయాల్లో,హిందువుల శుభ కార్యాలను జరిపిస్తున్న ఎల్లారెడ్డి పేట మండలంలోని పలు గ్రామాల్లోని పురోహితులు,అర్చకులను గుర్తించి హిందూ ఉత్సావ సమితి సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి గౌరవించారు. హిందూ ఉత్సావ సమితి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి గీతా మందిరంలో హిందూ ఉత్సావ సమితి సభ్యులు పురోహితులను,అర్చకులను సత్కరించి వారిని గౌరవించే మహత్కార్యాన్ని నిర్వహించారు. భారత దేశము దేవ భూమి అని ఇక్కడి నేలపై దేవుళ్ళు,దేవతలను నడయాడారని, మహర్షులను కన్న భారత దేశం ఎన్నో హిందూ సంస్కృతి ,సంప్రదాయాలకు నిలయం అని ఇక్కడ మునులు,ఋషులు,యోగులు ఉద్భవించి వేదాలు,ఇతిహాసాలు,పురాణాలు దేశ ప్రజలకు నేర్పించి వారిని భగవంతుడి చైతన్య స్వరూపాన్ని ఆరాధించాలని ప్రబోధించి హైందవ ధర్మాన్ని,సత్యాన్ని కాపాడాలని తెలిపిన మహాత్ములు పుట్టిన నేల ఇదని హిందూ ఉత్సావ సమితి నాయకులు,సభ్యులు తెలిపారు.ఆనాటి హైందవ ధర్మాన్ని నేటి వరకు కాపాడుతూ సనాతన ధర్మం గొప్పదని ధర్మాన్ని, సత్యాన్ని కాపాడుతూ హిందువులకు హితం నేర్పుతూ ,హిందూ ఆలయాలలో అర్చకులుగా,పౌర హితం కోరే పురోహితులను గౌరవించి వారిని సత్కరించాలని భావించిన హిందూ ఉత్సావ సమితి సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల అర్చకులను,పురోహితులను ఒక్క చోటకు చేర్చి వారు చేస్తున్న హిందూ సమాజ సేవలను గుర్తించి హాజరయిన వారందరినీ శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సన్మానం పొందిన వారిలోరాచర్ల దయానంద శర్మ, రాచర్ల రఘురామ శర్మ,రాము శర్మ, రాచర్ల శ్రీనివాస్ శర్మ,బుగ్గ వాసు శర్మ,రవి శర్మ,వేణు గోపాల చార్యులు,కొండపాక శ్రీనివాస చార్యులు, శ్రీనివాస్ శర్మ,దత్తు శర్మ,హనుమండ్ల శర్మ, ఫణి శర్మ,బిట్కూరు నవీన్ శర్మ,నిఖిల్ శర్మ లతో పాటు హాజరైన పలువురు పురోహితులను,అర్చకులు ఉన్నారు. మరికొందరు అర్చకులు,పురోహితులు అందుబాటులో లేనందున వారిని సత్కరించలేక పోయామని హిందూ ఉత్సావ సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,హిందూ ఉత్సావ సమితి నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది




**చులకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10.**గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగిరి మండల తహసీల్దార్ పర్నంది సుమన్, రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్,ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీరావు అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), వరదల నిర్వహణ మరియు భద్రత వంటి ఏడు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థులు తమ సమస్యలను గ్రామ సభల్లో తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగు నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వరదల నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలి. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. గ్రామ సభల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి హామీ పనులు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్య పనులను గుర్తించి వాటిని ప్రణాళికలో చేర్చుతున్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి గ్రామస్థుడు గ్రామ సభలకు హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులు వంటి ఘటనలపై వెంటనే ఫిర్యాదు చేయాలని, షీ టీమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విధంగా సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణ, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, కండె సాహితిపోశం, కండె లక్ష్మిగట్టయ్య, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ డి.ఈ దాసరి రాజ్ కుమార్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏ.ఈ సాన మధు, ఏఈఓ గుడికందుల అరవింద్, ఏంఎల్ హెచ్ పి కర్రావుల నవ్య, విద్యుత్ ఎస్ఈ కుమ్మరికుంట సతీష్, మిషన్ భగీరథ ఏ.ఈ అర్షనపల్లి సాయినిత్య, సెక్రటరీ గంగుల సంతోష్, ఏఎన్ఏం మన్నాల రాణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హేట్ గా.. 'లవ్ హుజురాబాద్'

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 10:** హుజురాబాద్ లో సుందరీకరణ పనులపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కరీంనగర్ రోడ్డులో ఫైర్ స్టేషన్ దగ్గర ప్రధాన రహదారిపై హుజురాబాద్కు వచ్చే సందర్శకులకు స్వాగతం చెప్పే విధంగా "లవ్ హుజురాబాద్" సింబల్ ను ఏర్పాటు చేశారు. లవ్ హుజురాబాద్ ఏర్పాటు చేసిన అధికారులు దాని



నిర్వహణపై మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దీంతో అది మందు బాబులకు అడ్డా గా మారింది. మునిసిపల్ అధికారులతో పాటు పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు కూడా దీన్ని పట్టించుకోవడం మానేశారు. ఫలితంగా ఎన్నో డబ్బులు వెచ్చించి నిర్మించిన "లవ్ హుజురాబాద్"సింబల్ హేట్ గా మారింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లవ్ హుజురాబాద్కు కొత్త కళ తీసుకురావాలని.. సందర్శకులు సెల్ఫీలు దిగే విధంగా సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమం తప్పకుండా పచ్చదనం పరిశుభ్రత నిర్వహించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# వర్షాకాలం వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 10 :** నిర్మల్ పట్టణంలో వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో గతంలో వర్షాలు కురిసి నీటిమయమైన శివాజీ చౌక్, మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో పట్టణంలో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వర్షాకాలం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణ ప్రజలకు వరద నీటి వల్ల ఇబ్బందులు కలగ కుండా చూడాలని అన్నారు. డ్రైనేజీలు, నాళాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పూడికలు తీసివేస్తూ నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు,తహసిల్దార్ రాజు,ఇతర అధికారులు,సిబ్బంది,పాల్గొన్నారు.

# పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకో...

**-ప్రజలు ఛీ కొట్టిన మార్పు రాదా**
**-ఎస్ ఎస్ అన్వర్, గాండ్ల మోహన్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ప్రజలు మూడుసార్లు ఎన్నికల్లో ఛీ కొట్టిన మార్పు రాదా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణలను కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా బుధవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమాన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులపై రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించకుండా వ్యక్తిగత ఆరోపణలకు దిగడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకులపై అసత్య ప్రచారాలు చేసినంత మాత్రాన వాస్తవాలు మారవని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం మరింత బలంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుపై పుట్ట మధు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న నాయకులపై ఆధారాలు లేని విమర్శలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని, వ్యక్తిగత ఆరోపణల కంటే ప్రజా సమస్యలపై మాట్లాడితే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఎలాంటి దుష్ప్రచారం చేసినా ప్రజల మద్దతు తగ్గదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమాన్ పూర్ పెద్ద చెరువు మత్స్యశాఖ చైర్మన్ గడప కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాజీ ఎంపీటీసీ శివ శంకరయ్య మల్యాల మహేష్ గౌడ్, సిద్ది పల్లె ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, ఏం సి డైరెక్టర్ దాసరి గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల గట్టయ్య, వెంగలి రాజయ్య గౌడ్, నగునూరి నరసయ్య గౌడ్, ఇనగంటి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించడానికి డిగ్రీలో కొత్త కోర్సులు

**-గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ జై కిషన్ ఓజా**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కొత్తగా ప్రవేశపెట్టిన ఏ ఈ డిపి కోర్సులైన బీకామ్ ఈ కామర్స్, బీ ఎఫ్ సి ఐ, బి ఎస్సి హెల్త్ కేర్ మేనేజ్మెంట్ కోర్సులు కీలక పాత్ర పోషిస్తాయని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా పేర్కొన్నారు.డిగ్రీ దోస్త్ అడ్మిషన్స్‌లో భాగంగా కమాన్‌పూర్,గుండారంలో క్యాంపెనింగ్ నిర్వహించి విద్యార్థుల కి డిగ్రీ కొత్త కోర్సుల వివరాలు, గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఉన్నటు వంటి కోర్సులు,ఆదునాతన సౌకర్యాలు ,సదుపాయాలు, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ ద్వారా భవిష్యత్తులో కలిగే ప్రయోజ నాలను వివరించారు.గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,అన్ని రంగాలలో ప్రోతహిస్తూ,ఉపాధి అవకా శాలను కల్పించుటలో ముందువరుసలో ఉందని తెలిపారు.చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యపూర్తి చేసిన ప్పటికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ సంసిద్ధత,ఉద్యోగ స్థలంలో ప్రవర్తన విధానం వంటి ప్రాక్టికల్ స్కిల్స్‌లో లోపం ఉండటం వల్ల ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు.ఈ సమస్య ను పరిష్కరించడం కోసం అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం( ఏ ఈ డి పి )కోర్సులు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఉద్యోగానికి అనుకూలమైన శిక్షణను అందిస్తాయి.బిఎఫ్ సిఐ,ఏ ఈడిపి ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షి



యల్ సర్వీసెస్,ఇన్సూరెన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి కీలక రంగాలపై పరిజ్ఞానం కల్పించ బడు తుంది.దీని ద్వారా క్యాంపస్ ప్లేసెమెంట్ లో అవకాశాలను గణనీయంగా పెంచు తుంది.ఈ కామర్స్ ఎంచుకోవడం ద్వారా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, ఫైనాన్షి యల్ సర్వీసెస్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.హెల్త్ కేర్ మేనేజమెంట్ ద్వారా ప్రభుత్వ, ప్రయి వేట్ రంగాలలో పని చేయవచ్చు.హాస్పి టల్స్,ఇన్సూరెన్స్,పర్మాషూటికల్,ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉద్యోగాలు పొందవచ్చు. ఈ కోర్సులు విద్య,ఉపాధికి కీలకమైన వారధిగా మారుతూ విద్యార్థుల వ్యక్తిగత మైన కెరీర్ మాత్రమే కాకుండా రాష్ట్ర ఆర్థికభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నా యని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.సతీష్, డా.రామకృష్ణ, కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ఎస్సై 2గా రజాక్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 10 :** ఎల్లారెడ్డిపేట ఎస్సై 2గా సయ్యద్ రజాక్ బుదవారం బాధ్యతలను స్వీకరించారు.కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేసిన రజాక్ పదోన్నతి పై ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 గా బదిలీపై వచ్చారు.




# సమృద్ధిగా వర్షాలు కురవాలి పాడిపంటలు చల్లగా ఉండాలి,,,,,,

**అక్కపల్లిలో ఊరందరూ పోచమ్మ పోలేరమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ఇంటీకో బోనం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 10 :** సమృద్ధిగా వర్షాలు కురవాలి,,,,,,,పాడిపంటలు చల్లగా ఉండాలని కోరుతూ,,,,,,,ఎల్లారెడ్డి పేట మండలం అక్కపల్లిలో కులాలకు అతీతంగా ఊరందరూ పోచమ్మ పోలేరమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సమూహికంగా ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించుకుని ముడుపు విప్పారు.అనాదిగా వస్తున్న హిందు సనాతన ధర్మం ప్రకారం గ్రామంలో వడగళ్ల వాన కురువవద్దని పంటలు బాగా పండాలని పాడి పంట పిల్లలను చల్లగా చూడాలని కోరుతూ గ్రామంలోని దేవాలయాలలో గ్రామ దేవతలకు గ్రామస్తులందరూ సమూహికంగా మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసి పంట చేతికి వచ్చే దశలో ప్రతి ఏటా ముడుపు కడుతారు, ఇలా చేయడం వల్ల వడగళ్ల వర్షాలు పడవని వారి నమ్మకం బుధవారం గ్రామంలో వడగండ్ల వాన పడకుండా,రైతులు పంట నష్టపోకుండా వేసిన పోలేరమ్మ పోచమ్మ గ్రామ దేవతల వద్ద ముడుపును విప్పడం జరిగింది.ఈ ఏడు సమృద్ధిగా వర్షాలు పడి,పాడిపంటలు చల్లగా ఉండాలని ఊరందరూ పోచమ్మ తల్లికి, పోలేరమ్మ తల్లికి సమూహికంగా మొక్కులు చెల్లించుకున్నారు, స్థానిక సర్పంచ్ మాదాసు స్రవంతి తో పాటు ఇంటికో బోనం ఎత్తుకొని మహిళలు వారి వారి ఇళ్ల నుంచి డప్పు చప్పుల్లతో పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలతో ప్రధాన వీధుల గుండా పోలేరమ్మ పోచమ్మ తల్లి ఆలయాలకు భారీ ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మహిళలు బోనాలలో కూరగాయలతో వండి తెచ్చిన అన్న ప్రసాదం తీపి వంటలను సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు కులాలకుఅతితంగా గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్జీ త్రీ ఏరియా ఇంజినీర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** రామగుండం-3 ఏరియా ఇంజినీర్‌గా నియమితులైన ఎ.ఉదయ భాస్కర్ బుధవారం రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్‌కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు.వారు ఆర్.జి.ఓసిపి-1ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులను నిర్వహిస్తు ఇటీవల జరిగిన బదిలీలలో రామగుండం-3 ఏరియాకు ఏరియా ఇంజినీర్‌గా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**-ప్రజాసేవలో ముందుండే నాయకుడు : ఆకుల నరసన్న**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 10 :** మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అర్ష మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యుడిగా, విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా ప్రజల్లో విశేష గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుంటున్నారని అన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ నాయకుడు అర్ష మల్లేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దళితులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ నిత్యం సేవలందిస్తున్నారని అన్నారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్,కాశెట్టి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్,అహ్మద్ హుస్సేన్, మూల కృష్ణారెడ్డి,శంకర్ బాబు, మైసాని మనోహర్, కాసారపు కిరణ్, గండి శ్యామ్, సమ్యుద్దీన్, ఫారుఖ్,వాజిర్, మాలోతు మహాలక్ష్మి, స్వప్న, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే సాబ్..!

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 10 :** మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆదేశాల మేరకు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.తిమ్మాపూర్ మండలం రేణికుంట శివారులోని మన ఫామ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో స్వయంగా ఆకుల నరసన్న కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్యుడిగా, ప్రజాప్రతినిధిగా విశిష్ట సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. వైద్య వృత్తిలో కొనసాగుతూ అనేక మంది ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడిన ఆయన, అదే సేవా స్ఫూర్తితో ప్రస్తుతం కూడా కరీంనగర్, మానకొండూరు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రజాసేవలో ముందుండాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, సముద్రాల రమణారావు కొలిపాక కనకరాజు, మిడిదొడ్డి కపిల్ మాధవ్, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది కొండ పరశురాం గౌడ్, తడకపల్లి రవి, నీలం శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ అక్రమ నిల్వల స్థావరంపై అధికారుల దాడి

**-భారీగా పుస్తకాలు, యూనిఫార్మ్స్ సీజ్**

**-ఎస్.ఎఫ్.ఐ, పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన ఎంఈఓ**





**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 10 :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ ఇళ్లలో భారీ ఎత్తున పాఠశాల టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు యూనిఫార్మ్‌లను నిల్వ ఉంచి, విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతం చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ అక్రమ స్థావరంపై విద్యాశాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు.ఎ.ఎస్.ఎఫ్.ఐ మరియు పి.డి.ఎస్.యు.విద్యార్థి సంఘాల మండల/జిల్లా కమిటీల నాయకులు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదుపై మండల విద్యాధికారి తక్షణమే స్పందించి ఈ తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో విద్యాశాఖ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ,ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ గృహంలో గుట్టలుగా నిల్వ ఉంచిన వేలాది పుస్తకాలను, యూనిఫార్మ్స్ మరియు బెల్టులు, టైలను అధికారులు గుర్తించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ, మార్కెట్ ధరల కంటే విపరీతమైన అధిక ధరలకు విక్రయిస్తున్న ఈ సరుకునంతటినీ అధికారులు అక్కడికక్కడే స్వాధీనం చేసుకొని (సీజ్), ఆ గదికి విద్యాశాఖ అధికారిక సీల్‌ను వేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారానికి తెరలేపిన శ్రీచైతన్యస్కూల్ యాజమాన్యంపై మరియు ఇందుకు సహకరించిన బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

**బలవంతపు కొనుగోళ్లు చెల్లవు:** ఏ ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాల కూడా విద్యార్థులను నిర్దిష్ట దుకాణాల్లో లేదా పాఠశాల పరిధిలోనే పుస్తకాలు, యూనిఫార్మ్స్ కొనాలని ఒత్తిడి చేయరాదని, అలా చేస్తే గుర్తింపు రద్దుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

**కొనసాగనున్న తనిఖీలు :** రాబోయే రోజుల్లో మండలం/జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై, పుస్తకాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

**విద్యార్థి సంఘాల హెచ్చరిక:**

"కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై విద్యాశాఖ తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నాము.భవిష్యత్తులో ఏ పాఠశాల అయినా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే AISF మరియు PDSU ఆధ్వర్యంలో బద్దలు కొడతాము. తల్లి దండ్రులను పీల్చి పిప్పి చేసే ఏ ప్రైవేట్ యాజమాన్యాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు."ఈ కార్యక్రమంలో AISF కార్య దర్శి కైలాష్ PDSUఅధ్యక్షులు వెంకటేష్ మండల/జిల్లా నాయకులు , విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు,పెద్దపెల్లి మండలం కనగర్తి మరియు పాలితం గ్రామలలో గ్రామసభలో భాగంగా గ్రామస్తులకు షీటీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ గురించి తెలిపారు.మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్గురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం షీ టీమ్ సభ్యులు,సురేష్,మౌనిక,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 10 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో.. స్థానిక మండలంలోని రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజ పల్లికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు ఈర్ల రాజు, ఈర్ల ప్రవీణ్, మునిగాల పోచయ్య, శనిగరపు సమ్మయ్య, నోముల కరుణాకర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, శనిగరపు రవి, ఎండి రమీజ్, సాయి కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, బిజెపి దేశంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజలంతా మళ్ళీ కెసిఆర్ వైపే చూస్తున్నారని అన్నారు. పెట్రోల్ ధరలు పెరిగాయని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజీపీకు స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 10 :** నిర్మల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్ ను, నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ.జానకి షర్మిల, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర డిజిపితో పాటుగా ఉమెన్ సేఫ్టీ, సిఐడి, ఏసీబీ డిజిపి చారు సిన్హా, మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ లను కూడా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఏఓ యూనస్ అలీ, పోలీసు అధికారులు ఉన్నారు.

# హుజురాబాద్లో.. గుండ్ల చెరువు మత్తడి ఎత్తు తగ్గించండి..

### -వరద ముప్పు నుండి కాపాడండి
### -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 10 :** హుజూరాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో ప్రతి వర్షాకాలంలో బ్యాక్‌వాటర్ ప్రభావం కారణంగా పట్టణంలోని పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు నీట మునిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, చెరువు వెనుక భాగంలో ఉన్న 100 మంది రైతుల వ్యవసాయ భూములు కూడా నీట మునిగి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని స్థానిక ప్రజలు, రైతులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి బుధవారం తీసుకువెళ్లారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ రైతులు, కాలనీవాసులు ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో పాటు ఇతర అధికారులను, సిబ్బందిని గుండ్ల చెరువు వద్దకు పిలిపించి ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులు, స్థానిక ప్రజల సమక్షంలో అధికారులకు వినతిపత్రం అందజేసి సమస్య తీవ్రతను వివరించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా గుండ్ల చెరువు మత్తడి ఎత్తును తగ్గించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. హుజూరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ సమస్యనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.

### చట్టం తన పని తాను చేసుకుంటుంది..

# తప్పు చేసిన వారిని వదిలిపెట్టదు

### -పుట్ట మధుకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు




**చురకలు ప్రతినిధి,మంథని,జూన్ 10 :** చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం రామగుండంలో పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సూరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాపాలనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని అన్నారు. చట్టబద్ధంగా పోలీసులు తమ విధులు నిర్వర్తిస్తున్నారని, దానిని రాజకీయ రంగు పులమడం సరికాదని పేర్కొన్నారు.పూదరి సత్యనారాయణ గౌడ్‌ను పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకెళ్లిన అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, దీనికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేదా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మంథని నియోజకవర్గంలో జరిగిన అనేక ఘటనల సందర్భంగా పోలీసులపై విమర్శలు చేయని పుట్ట మధుకర్, ప్రస్తుతం చట్ట ప్రక్రియ కొనసాగుతుండగా పోలీసులను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. పూదరి సత్యనారాయణగౌడ్ అరెస్టు విషయంలో అందుబాటులో ఉన్న ఆధారాల మేరకే పోలీసులు చర్యలు చేపట్టారని తెలిపారు .మంథని కోర్టులో న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో కేసును గోదావరిఖని కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. కేసు పత్రాలు, ఎఫ్ఐఆర్ తదితర అంశాలను సక్రమంగా సమర్పించాలని మాత్రమే న్యాయమూర్తి సూచించారని, కేసును తిరస్కరించినట్లు ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పుట్ట మధుకర్ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. ఒకవైపు భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని, మరోవైపు దుర్భాషలాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులను అవమానించేలా మాట్లాడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఏకవచనంతో సంబోధించడం రాజకీయ సంస్కృతికి మంచిది కాదన్నారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరేళ్ళి కిరణ్‌గౌడ్, ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 10 :** భూపాలపల్లి మున్సిపాలిటీ ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 15వ వార్డుల సంయుక్త వార్డు సభ ఫకీర్ గడ్డ హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ,సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని, ప్రజలు సూచించిన అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని తెలిపారు. భూపాల పల్లి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం వార్డుల ప్రజల నుంచి వినతులు, సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,కమిషనర్ ఉదయ్ కుమార్,ప్రజాప్రతినిధులు,వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లంబడి తండా గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### -15 లీటర్ల గుడుంబా, మద్యం బాటిళ్లు స్వాధీనం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 10 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లంబడి తండా గ్రామంలో బుధవారం బెల్లంపల్లి రూరల్ సిఐ హనూక్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. తనిఖీలలో జగారి అంకులు ఇంట్లో 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామంలో అజ్మీర శేఖర్ వద్ద 144 ఓసి మద్యం సీసాలు, 2 డెక్కన్ వైట్ ఫుల్ బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. గుడుంబా తయారీ,విక్రయాలు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైలు రామకృష్ణ, కిరణ్ కుమార్ లతోపాటు బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపర్ వైర్ దొంగతనం కేసును చేదించిన పోలీసులు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 10 :** బెల్లంపల్లి శాంతి ఖని గని లో ఇటీవల జరిగిన కాపర్ వైర్ దొంగతనం కేసును పోలీసులు బుధవారం చేదించారు.వివరాలను మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బెల్లంపల్లి రూరల్ సీఐ సిహెచ్ హనూక్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం కాపర్ వైర్ దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు పొందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ సిబ్బందితో శాంతి ఖని గని ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా కొందరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా ప్రవర్తించారు. వారిని విచారించగా వారి వద్ద 10 కిలోల కాపర్ వైర్ లభించింది.పాస్టర్ గోపాల్ (మందమర్రి), తలమంచి అశోక్ (మందమర్రి),తలమంచి కళ్యాణ్ (మందమర్రి), పాస్టర్ వీరస్వామి (మందమర్రి), పార్థన్ గణేష్ (మందమర్రి), రాజ సమ్మయ్య (మందమర్రి), వాస్తవం సారయ్య (మందమర్రి) అనే ఏడుగురు వ్యక్తులు కాపర్ వైర్ ను బెల్లంపల్లి శాంతి ఖని గని లో దొంగతనం చేశామని,అక్కడే ఉన్న చెట్లలో దాచిపెట్టి తీసుకెళ్దామని వచ్చామని పోలీసులకు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ఏడుగురు వ్యక్తులను రిమాండ్ కు తరలించారు.బుడగ జంగాల కులానికి చెందిన వీరు గతంలో రామకృష్ణాపూర్ పరిధిలో రెండు కేసుల్లో కూడా నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వీరిని పట్టుకున్న టూ టౌన్ ఎస్ఐ చిలుముల కిరణ్ కుమార్, సీసీఎస్ ఎస్ఐ శిరీష, హెడ్ కానిస్టేబుల్ హేమ సుందర్, కానిస్టేబుల్ శ్రీనివాస్, రాజేశ్వర్, రాములను సిఐ హనూక్ అభినందించారు.

## కమాన్‌పూర్ పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** కమాన్ పూర్ పట్టణంలో విద్యుత్ కు గురువారం అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ అశోక్ కుమార్ తెలిపారు.గురువారం ఉదయం కమాన్ పూర్ గ్రామంలో 11 కె.వి విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్న చెట్టు కొమ్మలను తొలగించే పనులు చేపట్టనున్నందున, ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని తెలిపారు.విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు హనుమాన్ నగర్,గోకుల్ నగర్,శివాజీ నగర్ రాజేందర్ నగర్,శ్రీపాదరావు బొమ్మ ప్రాంతం,సినిమా టాకీస్ ఏరియా ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడడం ఉందని తెలిపారు.వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించగలరని కోరడమైనది.

# ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**కరీంనగర్ జూన్ 10 :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 43, 42వ డివిజన్ పరిధిలో గోదాంగడ్డ, భగత్నగర్, మోమిన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన




కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఏ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, కంటెస్టేడ్ కార్పొరేటర్ అబ్దుల్ గఫ్ఫార్, మాజీ కార్పొరేటర్ లింగపల్లిశ్రీనివాస్, నాయకులు మేరాజ్, , వలి, ఇమ్రాన్, ఇస్మాయిల్, రియాజ్, ఇంతియాజ్, ముబిన్, నదీమ్, యాసర్, ఉమర్, శానవాజ్, సమీర్ డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**-సిపిఐ నాయకులకు పోలీసు మధ్య తోపులాట, తీవ్ర ఉద్రిక్తత**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, జూన్ 10 :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్, నిత్యవసర ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్,మోట పలుకుల రమేష్ విమర్శించారు.సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పెరిగిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకోవడంతో సిపిఐ నాయకులు, కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, మోట పలుకుల రమేష్ లు మాట్లాడుతూ "పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజల జీవితం దుర్భరంగా మారింది.రైతులు, కార్మికులు,ఆటో డ్రైవర్లు,చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోంది" అని ఆరోపించారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహిస్తున్న క్రమంలో గేటు లోపటికి దూసుకెళ్తున్న సిపిఐ నాయకులను అడ్డుకునే ప్రయత్నంలో సిపిఐ నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరగగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.ప్రజల సమస్యలపై పోరాడే రాజకీయ పార్టీల గొంతు నొక్కే ప్రయత్నాలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ నిత్యవసర ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని ప్రవీణ్, రమేష్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కుడుదల వెంకటేష్,నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్,గనగళ్ల జోగేష్, ఉల్లేరావు బన్నీ,గోలి లావణ్య,గంప శ్రావణి,పల్లెల రజిత,పెద్దమాముల సంధ్య,ఇటుకల శ్రీలత,గడ్డం సరూప, జెట్టి శోభారాణి పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు, మైనంపల్లిలను కలిసిన భూంపల్లి రాజయ్య





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జూన్ 10 :** హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులను కమాన్‌పూర్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు భూంపేల్లి రాజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.కమాన్‌పూర్ మండలం అభివృద్ధితో పాటు ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాల కల్పనపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. భూంపేల్లి రాజయ్య మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సామాజిక,రాజకీయ అంశాలపై చురుకుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశం అనంతరం భూంపల్లి రాజయ్య మంత్రి శ్రీధర్‌బాబు,మైనంపల్లి హనుమంతరావులకు శుభాకాంక్షలు తెలియజేసి, కమాన్‌పూర్ ప్రాంత అభివృద్ధికి తమ సహకారం కొనసాగించాలని కోరారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి



**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-కోట్ల రూపాయలను వెచ్చించి పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం**

**-పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి**

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పట్టణ కౌన్సిలర్లతో కలిసి పారిశ్యుద్ధం, త్రాగు నీరు, వీధి దీపాలు, సీజనల్ వ్యాధులు,అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర అంశాలపై మున్సిపల్ అధికారులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారిశ్యుద్ధంపై దృష్టి సారించాలని పట్టణ కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచనలు చేశారు. పెద్దపల్లి పట్టణంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు, మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, రూ. 7 కోట్లతో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్,అమృత్ 2.ం పతకం, మరుగుదొడ్లు మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వాటన్నింటినీ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రానున్న కొద్ది రోజుల్లో పట్టణంలో వార్డు వార్డున క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. ప్రతి వార్డులో పారిశ్యుద్ధం మరింత మెరుగు పరిచేలా కమిషనర్ మరియు చైర్మన్ చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.అభివృద్ధి కార్యక్రమాలు ఎన్ని చేపట్టినా వాటిని పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేసే దిశగా అధికారులు మరియు ప్రజాప్రతి నిధులు చూడాలని కోరారు.పట్టణంలో దాదాపు 77కోట్లపై చిలుకు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వైస్ చైర్మన్,పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,వార్డుఆఫీసర్లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో

# మొక్కలు నాటిన సిఐ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 10 :** ఎల్లారెడ్డిపేట సీఐ ఓ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు.సిఐ ఓ వెంకటేశ్ మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాల కోసం మొక్కలను నాటాలని సీఐ పిలుపునిచ్చారు.వర్షాలు సమృద్ధిగా కురువాలన్న వాతావరణం చల్లగా ఉండాలన్న చెట్లను ప్రతి వ్యక్తి పెంచాలని చెట్లను విచ్చల విడిగా నరికివేయడం వలన వాతావరణం పాడైపోతుందని చెట్లను నరికివేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాహుల్ రెడ్డి సయ్యద్ అబ్దుల్ రజాక్ హెడ్ కానిస్టేబుల్స్ షబ్బీర్ అలీ షబ్బీం, కానిస్టేబుల్ పరుశురాములు యాకూబ్ పాల్గొన్నారు.